www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ, అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

మంగళవారం 16-06-2026
సంపుటి: 2 సంచిక: 52
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 04
వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



## అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం..

### త్వరలోనే సంతకాలు

**న్యూఢిల్లీ, జూన్ 15:** అమెరికా, ఇరాన్ మధ్య చారిత్రాత్మక శాంతి ఒప్పందం కుదిరినట్లు యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. హర్మూజ్ జలసంధిపై అమెరికా నావికాదళ దిగ్బంధాన్ని తక్షణమే తొలగిస్తున్నట్లు, ఎలాంటి పన్నులు లేకుండా చమురు సరఫరాను పునరుద్ధరించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ ఒప్పందంపై ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ స్పందిస్తూ.. తమ సైన్యం ముందు అమెరికా, ఇజ్రాయెల్ లొంగిపోయాయని, ఇది తమ విజయమని ప్రకటించింది. అయితే, ఈ అవగాహన ఒప్పందం (ఓనీజ) అంటే శత్రువును పూర్తిగా నమ్మడం కాదని, అమెరికా కదలికలపై తాము పూర్తి నిఘా ఉంచుతామని ఇరాన్ స్పష్టం చేసింది. జూన్ 19న ఈ ఒప్పందంపై అధికారికంగా సంతకాలు జరగనున్నాయి.

## ప్రభుత్వ బడుల్లో అల్పాహార పథకం ప్రారంభం..

### విద్యార్థులకు సీఎం రేవంత్ సందేశం



2వ పేజీలో...

హైదరాబాద్, జూన్ 15: వేసవి సెలవుల అనంతరం తెలంగాణ వ్యాప్తంగా సోమవారం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. కొత్త విద్యా సంవత్సరం తొలి రోజు నుంచే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అల్పాహార పథకాన్ని ప్రారంభించింది. రాష్ట్రంలోని 1,269 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పథకాన్ని అమలు



## మెట్రోకు కేంద్రం నిధులు ఇవ్వడంలేదు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2వ పేజీలో...

హైదరాబాద్15: జంటనగరాల ప్రజలకు, క్యూర్ పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. అంతర్జాతీయ నగరానికి అంతర్జాతీయ ప్రమాణాలతో రవాణా సౌకర్యాలు ఉండాలని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. వైఎస్ హయాంలో ఆనాటి కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి జైపాల్ రెడ్డి గారు హైదరాబాద్ కు మెట్రో ప్రాజెక్టు తీసుకొచ్చారు . వైఎస్ మరణానంతరం రోశయ్య హయాంలో మొదటిదశ మెట్రో



2వ పేజీలో...

## బాల్య వివాహం బతుకు ఆగం పై రాష్ట్రవ్యాప్త పోరు

### తరుణి స్వచ్ఛంద సంస్థ తో అవగాహన ఒప్పందం చేసుకున్న తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ

హైదరాబాద్15:రాష్ట్రంలో బాల్య వివాహాలు, మైనర్ గర్భధారణలను అరికట్టేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ కీలక అడుగు వేసింది. ఈ దిశగా బాలికల సాధికారత, బాల్య వివాహాల నిరోధం, మానవ అక్రమ రవాణా నిరోధం వంటి అంశాల్లో రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న తరుణి స్వచ్ఛంద సంస్థతో మహిళా, శిశు సంక్షేమ శాఖ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సోమవారం సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఒఝా, తరుణీ ఫౌండర్స్ మమతా రఘువీర్, రఘువీర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, బాల్య వివాహం ఒక కుటుంబ సమస్య మాత్రమే కాదని, అది బాలికల భవిష్యత్తును ప్రభావితం చేసే సామాజిక సమస్య అని పేర్కొన్నారు. బాల్య వివాహాల కారణంగా బాలికల విద్య మధ్యలోనే ఆగిపోవడం, ఆరోగ్య సమస్యలు తలెత్తడం,



2వ పేజీలో...

## పాలసీలు చేయాల్సిన ప్రభుత్వ పెద్దలు కార్మికులను మభ్య పెట్టే ప్రయత్నం

### సింగరేణికి బకాయి ఉన్నరూ. 50 వేల కోట్లను వెంటనే చెల్లించాలి

### బొగ్గుబాయి పర్యటన లో కవిత

**మందమర్రి15:** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత సోమవారం మందమర్రిలో పర్యటించారు. బొగ్గుబాయి'' కార్యక్రమంలో భాగంగా కాసిపేట మైన్ 1 పరిశీలించి కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాలసీలు చేయాల్సిన సీఎం, డిప్యూటీ సీఎం లే వినతి పత్రాలిస్తూ సింగరేణి కార్మికులను మభ్య పెడుతున్నారని ఆరోపించారు. డిపెండెంట్ ఉద్యోగాలతో సహా అన్నింటిలో కార్మికులకు అన్యాయం చేస్తున్నారు. కార్మికులకు హెచ్ఎంఎస్, టీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కవిత మాట్లాడుతూ తెలంగాణ లో కొత్త రాజకీయ శక్తిగా వచ్చాం. సింగరేణి బిడ్డల ఆశీర్వాదం కోసం ఇక్కడకు వచ్చాను. తెలంగాణ ఉద్యమంలో కలిసి పనిచేశాం, బీఆర్ఎస్ ప్రభుత్వంలోనూ కలిసి పనిచేశాం. నేను ఎక్కడ ఉన్న కూడా అనునిత్యం మీ పక్కనే ఉండి పోరాటం చేశాను. సింగరేణిలోని మెడికల్ బోర్డు పెట్టకపోతే హైదరాబాద్ లోని సింగరేణి భవన్ ను ముట్టడించాం. ఈ ప్రభుత్వంలో సర్వసామాన్యంగా జరగాల్సిన పనులకు కూడా పోరాటం చేయాల్సి వస్తోందని అన్నారు. హైదరాబాద్, ఢిల్లీలో ఉండి మనకు బొగ్గు బావులు తేవాల్సిన సీఎం, డిప్యూటీ సీఎం లు మీకే వినతి పత్రాలు ఇస్తున్నారు. మనకు ఐటీ సమస్య లేకుండా, నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డు పెట్టాల్సిన పనులు ఈ ప్రభుత్వం చేయటం లేదు. చేయాల్సిన పనులు చేయకుండా ఇక్కడకు వచ్చి కార్మికులను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కానీ కార్మికులతో నిరంతరం ఉండి ఎవరు పోరాటం చేస్తారో మీ అందరికీ తెలుసు. మనకు ముఖ్యంగా హక్కుగా రావాల్సిన డిపెండెంట్ ఉద్యోగాల కోసం పోరాటం చేయాల్సి ఉంది. సింగరేణికి బొగ్గు బావులు తెచ్చుకుంటే దాదాపు లక్ష ఉద్యోగాలు ఇవ్వవచ్చు. కానీ అన్నింటినీ ప్రైవేట్ పరం చేయాలని, అండర్ గ్రౌండ్ మైనింగ్ ను రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నారు. టీఆర్ఎస్ కార్మికుల కోసం



## సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు

**ఓపెన్ కాస్టుత విస్తరణతో సంస్థకు నష్టం**
**సింగరేణి బకాయిలు 50వేల కోట్లు చెల్లించాలి**
**కార్మికుల హక్కుల కోసం హెచ్ఎంఎస్తో కలిసి పోరాటం**
**'బొగ్గుబాయిబాట కార్యక్రమంలో టిఆర్ఎస్ చీఫ్ కవిత**

మిగతా 2లో...

## తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థులకు 'బ్రేక్ఫాస్ట్ విత్ మిల్క్' పథకం

### రాజభవన్ స్కూల్లో ప్రారంభించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్,జూన్15:** తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్ఫాస్ట్ విత్ మిల్క్' పథకం ప్రారంభమైంది. సోమవారం ఉదయం రాజ్భవన్ ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి బ్రేక్ఫాస్ట్ చేసిన మంత్రి.. వారికి పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ



పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించే విధంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. వారంలో 6 రోజులు మంచి బ్రేక్ఫాస్ట్ పాలు, రాగి జావాను అందిస్తున్నామని.. దాదాపు రూ. 800 కోట్ల వ్యయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. విద్యార్థులను ప్రైవేట్ స్కూళ్ల నుంచి ప్రభుత్వ స్కూళ్లకు పంపించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ స్కూల్లో చదివితేనే ప్రభుత్వ పథకాలు అందుతాయనే రోజులు రానున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలు కావాలి కానీ ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూల్ వద్దు అనే భావన ఉందన్నారు. దాన్ని తొలగించేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు రూ. 800 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కలెక్టర్ ప్రియాంక పాల్గొన్నారు

## జర్మన్ భాషా ప్రావీణ్యంతో అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

### మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి



హైదరాబాద్15:జర్మన్ భాష నేర్చుకోవడంలో క్రమశిక్షణ, నిరంతర సాధనే విజయానికి మార్గమని రాష్ట్ర మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. విదేశీ భాషల్లో ప్రావీణ్యం సాధించడం ద్వారా యువత అంతర్జాతీయ స్థాయిలో లభించే ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చని ఆయన అన్నారు. హైదరాబాద్లోని టామ్కామ్ (టాఓఅూఓ) కార్యాలయంలో జర్మన్ భాషా శిక్షణ పొందుతున్న విద్యార్థులు, అధ్యాపకులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్మనీలో ఉద్యోగ అవకాశాలను లక్ష్యంగా పెట్టుకున్న యువత కోసం టామ్కామ్ ఆధ్వర్యంలో జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నర్సింగ్, ఇంజినీరింగ్ తదితర రంగాల్లో జర్మనీలో మంచి వేతనాలతో కూడిన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. కొత్త భాషను నేర్చుకుని జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఉద్యోగాలు సాధించడం యువతకు గొప్ప అవకాశమని అన్నారు. ఇటీవల మందమర్రిలో ప్రారంభించిన జర్మన్ భాషా శిక్షణ తరగతులకు విశేష స్పందన లభించిందని తెలిపారు. మందమర్రి కేంద్రంలో ఇప్పటికే సుమారు 200 మంది యువత జర్మన్ భాషా కోర్సులో చేరినట్లు వెల్లడించారు. విద్యార్థుల హాజరును



## ఇందిరమ్మ ఇళ్లకు 77 లక్షల దరఖాస్తులు

### స్థలం లేనివారికీ మంజూరు

**హైదరాబాద్ 15:** తెలంగాణ రేవంత్ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి మంచి స్పందన వస్తోంది. ఇప్పటివరకు ఇళ్లకోసం దాదాపు 77 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. తొలి విడత ఎల్1లో సొంత స్థలం ఉండి ఇళ్లు లేని 23 లక్షల మందిని ప్రభుత్వం ఎంపిక చేసి రూ. 6,500 కోట్లు కేటాయించింది. ప్రస్తుతం రెండో విడత మంజూరు చేయనుంది. ఇక స్థలం లేనివారికి ప్రభుత్వ స్థలాల్లో కట్టించాలని భావిస్తోంది. కాగా తొలి విడతలో పూర్తయిన ఇళ్లు ఆమోదయోగ్యంగా ఉండటంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు ఆసక్తి పెరిగింది.





## విద్యార్థులకు శుభాకాంక్షలు

### సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్15: వేసవి సెలవుల అనంతరం మళ్లీ బడి బాట పట్టిన విద్యార్థులందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వకశుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో ముఖ్యమంత్రి గారు విద్యార్థినీ విద్యార్థులకు, అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. సీఎం మాట్లాడుతూ "పాఠశాల అనేది కేవలం చదువులు నేర్చుకునే స్థలం మాత్రమే కాదు. మన వ్యక్తిత్వాన్ని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే ఆలయం. ప్రతి పుస్తకం ఒక కొత్త ప్రపంచానికి తలుపు లాంటిది. ప్రతి పాఠం ఒక కొత్త అవకాశానికి మార్గం. విద్య మన భవిష్యత్తుకు వెలుగు నింపే శక్తి. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని విశ్వసిస్తాను. అందుకే అత్యున్నత ప్రమాణాలతో విద్యారంగం విలసిల్లాలని అనేక సంస్కరణలు చేపట్టాం. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి పోషకాలతో కూడిన ఆహారం అందించడమే కాకుండా అనేక చర్యలు చేపట్టామని అన్నారు. ప్రతి రోజును ఉత్సాహంతో ప్రారంభించి, గురువుల మార్గదర్శకత్వంలో జ్ఞానాన్ని సంపాదించండి. కష్టపడి చదవండి. మంచి విలువలను అలవర్చుకోండి. మీ కలలను నిజం చేసుకునేందుకు నిరంతరం శ్రమించండి. నేటి విద్యార్థులే రేపటి భారతదేశ నిర్మాతలు. మీలోని ప్రతిభను వెలికితీసి, కుటుంబానికి, సమాజానికి, రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలవాలి. "విద్యే గొప్ప సంపద ? దానిని ఎవరూ దోచుకోలేరు. విద్యతోనే విజయం, విద్యతోనే వికాసం." ఈ విద్యా సంవత్సరం మీ అందరికీ జ్ఞానం, ఆనందం, విజయాలను అందించాలని ఆకాంక్షిస్తూ... అందరికీ శుభారంభం ఆనందంగా బడికి వెళ్లండి, ఆసక్తిగా నేర్చుకోండి, ఉన్నత లక్ష్యాలను సాధించండి" అని ముఖ్యమంత్రి ఒక సందేశంలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో అల్పాహార పథకం ప్రారంభం..

మొదటిపేజీ తరువాయి...

చేస్తుండగా, దీని ద్వారా సుమారు 1.44 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ పథకం కింద విద్యార్థులకు వారంలో మూడు రోజులు పాలు, మిగిలిన మూడు రోజులు రాగి మాల్ట్ అందిస్తారు. ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులందరికీ ఈ అల్పాహారం వర్తిస్తుంది. ఇప్పటికే అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా విస్తరించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడం, హాజరు శాతం పెంచడం, డ్రాపౌట్లను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. చాలా రోజుల తర్వాత పాఠశాలలు తెరుచుకోవడంతో విద్యార్థుల సందడి నెలకొంది. కొత్త దుస్తులు, బ్యాగులతో విద్యార్థులు ఉత్సాహంగా బడిబాట పట్టారు. పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. "పాఠశాల కేవలం పాఠాలు నేర్పే ప్రదేశం కాదు. మన వ్యక్తిత్వాన్ని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయం.



తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని నేను గట్టిగా నమ్ముతున్నాను. అందుకే విద్యా రంగాన్ని అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు అనేక సంస్కరణలు చేపట్టాం" అని సీఎం తన సందేశంలో పేర్కొన్నారు."అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి పౌష్టికాహారం అందించడమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులు ఉత్సాహంగా చదువుకోవాలి. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో జ్ఞానాన్ని సంపాదించి, మీ కలలను సాకారం చేసుకోవాలి. విద్య అనేది ఎవరూ దొంగిలించలేని గొప్ప సంపద" అని విద్యార్థులకు సూచించారు.

# బాల్య వివాహం బతుకు ఆగంపై రాష్ట్రవ్యాప్త పోరు

మొదటిపేజీ తరువాయి...

ఆర్థిక స్వావలంబన దెబ్బతినడం వంటి అనేక ప్రతికూల ప్రభావాలు ఏర్పడుతున్నాయని చెప్పారు. బాల్య వివాహం-బతుకు ఆగం అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోషల్ మీడియా కేంద్రంగా ఈ ప్రచారం మరింత విస్తృతంగా జరగాలన్నారు. తెలంగాణలో బాల్య వివాహాలు, మైనర్ గర్భధారణల నివారణకు ప్రభుత్వం ఇప్పటికే అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, ఇప్పుడు తరుణి వంటి అనుభవజ్ఞ సంస్థ సహకారంతో ఈ ప్రయత్నాలను మరింత విస్తృత స్థాయిలో తీసుకెళ్తామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాలికలకు వారి హక్కులు, ఆరోగ్యం, విద్య, భద్రతపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.

ఈ ఒప్పందం ద్వారా అంగన్వాడీ సిబ్బంది, సూపర్వైజర్లు, సీడీపీవోలు, ఇతర శాఖల క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రత్యేక శిక్షణలు అందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే సామాజిక మాధ్యమాలు, డిజిటల్ ప్రచార కార్యక్రమాల ద్వారా బాల్య వివాహాల దుష్పరిణామాలు, మైనర్ గర్భధారణల ప్రమాదాలపై విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. బాలికల విద్య,



ఆరోగ్యం, సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న మంత్రి, "ప్రతి బాలిక తన కలలను సాకారం చేసుకునే వాతావరణం కల్పించడం మనందరి బాధ్యత. బాల్య వివాహాలకు పూర్తిగా ముగింపు పలకడానికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, సమాజం కలిసి పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. తరుణి స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ మమతా రఘువీర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి బాల్య వివాహాలు, మైనర్ గర్భధారణల తగ్గింపునకు సాంకేతిక సహకారం, అవగాహన కార్యక్రమాలు, శిక్షణలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# మెట్రోకు కేంద్రం నిధులు ఇవ్వడంలేదు

మొదటిపేజీ తరువాయి...

కోసం ఒప్పందాలు జరిగాయి. 2017 నాటికి మెట్రో మొదటి దశ పూర్తి చేయాలని లక్ష్యంగా ప్రాజెక్టు మొదలైంది. తెలంగాణ వచ్చాక చారిత్రక కట్టడాల సాకుతో మెట్రో మొదటి దశను అడ్డుకున్నారు. కేసీఆర్ చర్యలతో మెట్రో మొదటి దశ మూడేళ్లు ఆలస్యమైందని అన్నారు. 15 వేల కోట్లతో పూర్తింకావాల్సిన ప్రాజెక్టు 22 వేల కోట్లకు చేరింది. ప్రాజెక్టు ఆలస్యం, కోవిడ్ ప్రభావంతో ఈ ఎల్ అండ్ టీ నష్టాల్లో కూరుకుపోయింది. పదేళ్లు మెట్రో విస్తరణపై గత ప్రభుత్వం ప్రయత్నించలేదు. వాళ్ల ఆస్తులు పెంచుకునేందుకు తప్ప ప్రజల కోసం ఆలోచించలేదు. హైదరాబాద్ మెట్రో 9 వ స్థానానికి పడిపోయిందని అన్నారు. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెట్రో విస్తరణ జరగాలని నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వాన్ని ఫేజ్ 2 కోసం ప్రధానితో పాటు కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తిచేశాం. ఫేజ్ 1 నిర్మించిన ఎల్ అండ్ టీ తోనే ఫేజ్ 2 నిర్మించాల్సి ఉంటుందని కేంద్రం నిబంధన పెట్టింది. ఈ ప్రతిపాదనకు ఎఎల్ అండ్ టీ అంగీకరించలేదు. గత నష్టాలతోనే సతమతమవుతున్న తమకు ఫేజ్ 2 నిర్మించడం కష్టమని తేల్చి చెప్పింది. 30 వేల కోట్ల ఆస్తి సృష్టించినా ఏటా 400 కోట్లు నష్టం వస్తుందని చెప్పిందని అన్నారు. అందుకే ఫేజ్ 2 నిర్మాణంలో భాగస్వామ్యం కామని స్పష్టంగా చెప్పింది. భవిష్యత్ నిర్వహణకు కూడా ఒప్పుకోమని తిరస్కరించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి అడిగాం. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం ఒక్కటే ఏకైక పరిష్కారం అని కేంద్రం చెప్పింది. 30 వేల కోట్ల ఎల్ అండ్ టీ మెట్రో ఆస్తిని 15 వేల కోట్లకే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసింది. 13,600 కోట్లు 8.25 శాతం వడ్డీకి బ్యాంకుల్లో ఎల్ అండ్ టీ మెట్రోపై రుణం తెచ్చుకుంది. ఆ లోన్ రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. ఐఆర్ఎఫ్సీ ద్వారా తక్కువ వడ్డీకి రాష్ట్ర ప్రభుత్వం రుణాలు తీసుకోవడానికి . 13,600 కోట్లు 4 శాతం వడ్డీకి జపాన్ సంస్థతో అప్పు తీసుకొచ్చాం. ఇది ఐఆర్ఎఫ్సీ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ కావాల్సి ఉంది. 1400 కోట్లు మేం కట్టాల్సింది కట్టాం. లోన్ వచ్చినట్లే అని అనుకుంటే కిషన్ రెడ్డి అడ్డుకున్నారు . మే 20 న ఖట్టర్ ను, 21 న అశ్వినీ వైష్ణవ్ ను కలిసి ఇవ్వొద్దని చెప్పారు. అందుకే మేం కిషన్ రెడ్డి వెనక పడుతున్నాం. ఇవాళ నిధులు విడుదల కావాల్సి ఉంది.. ఆ బాధ్యత





కిషన్ రెడ్డిదే. మీకు కష్టమనుకుంటే మీ 50 శాతం భాగస్వామ్యం అవసరం లేదు . మీరు ఎన్వోసీ ఇవ్వండి? మేమే పూర్తిగా భరించి మెట్రో విస్తరణ చేసుకుంటామని అన్నారు. మీరు సికింద్రాబాద్ ఎంపీగా ఉన్నారు.. నలుగురు మీ ఎంపీలు ఉన్న ప్రాంతంలోనే మెట్రో విస్తరణ జరగాల్సి ఉంది. ఎందుకు కిషన్ రెడ్డి బాధ్యత తీసుకోరు? వరంగల్ ఎయిర్ పోర్టు స్పీడ్ అయ్యాక వెళ్లి రామ్మోహన్ నాయుడిని కలిశాడు.. ఆ పనులు స్లో అయ్యాయి. జపాన్ సంస్థ ఇప్పటికే నిధులను ఐఆర్ఎఫ్సిఅ కి విడుదల చేసింది.. కానీ ఎఖీఈఅ రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయడంలేదు. ఆ డబ్బులకు వడ్డీ ఎవరు కట్టాలి. కిషన్ రెడ్డి చెప్పాలి రిజర్వు బ్యాంకును ఒప్పించిన లెటర్ కూడా తీసుకెళ్లి ఇచ్చాం.. అయినా లోన్ ట్రాన్స్ఫర్ కాకుండా అడ్డుకున్నారు దీనిపై కిషన్ రెడ్డి బాధ్యత తీసుకుంటారా లేదా అని ప్రశ్నించారు. లేకపోతే ఎన్వోసీ ఇచ్చి మీ భాగస్వామ్యం వదులుకుంటారా? అలా చేస్తే మేమే మెట్రో ఫేజ్ 2 కట్టుకుంటాం. కేసీఆర్ రండ అని మాట్లాడితే ఆయన్ను కిషన్ రెడ్డి పల్లెత్తు మాట అనలేదు.. ఎదురు చెప్పలేదు. మేమేం అనకపోయినా మాపై సవాళ్లు విసురుతున్నారు. 122 కి.మీ మెట్రో రెండోదశకు కేంద్రం భాగస్వామ్యం తీసుకుంటుందా లేదా? మెట్రో ఫేజ్ 2 కు ఎన్వోసీ ఇస్తారా లేదా? కిషన్ రెడ్డి చెప్పాలి . ఇవాళ ట్రాన్స్ఫర్ కావాల్సిన లోన్ ట్రాన్స్ఫర్ చేయించండి. కిషన్ రెడ్డి పై మాకు గౌరవం ఉంది? కానీ ఆయనపై అసహనం ఉంది. కిషన్ రెడ్డి వెనక కేటీఆర్ ఉన్నారు? కేటీఆర్ కుట్రలు కిషన్ రెడ్డి సహకరిస్తున్నారు. అహ్మదాబాద్, ఉత్తర ప్రదేశ్, వైజాగ్ కు కూడా మెట్రోను మంజూరు చేశారు.. కానీ తెలంగాణకు ఇవ్వడంలేదు. . వివక్ష ఏ స్థాయిలో ఉందో మీరే అర్థం చేసుకోండి. రాజకీయాల కోసం నేను మాట్లాడటంలేదు. మెట్రో మొదటి దశను స్వాధీనం చేసుకొని, మెట్రో ఫేజ్ 2 ను పూర్తి చేసుకోవడమే మా లక్ష్యమని స్పష్టం చేసారు.

# జర్మన్ భాషా ప్రావీణ్యంతో అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

మొదటిపేజీ తరువాయి...

నిరంతరం పర్యవేక్షిస్తూ శిక్షణ నాణ్యతను మరింత మెరుగుపరుస్తున్నామని చెప్పారు. విదేశీ ఉద్యోగాలను పొందడంలో భాషా ప్రావీణ్యమే ప్రధాన అడ్డంకిగా మారుతోందని, దానిని అధిగమించేందుకు విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఒక్క తరగతిని కూడా మిస్ కాకుండా క్రమం తప్పకుండా హాజరై భాషపై పూర్తి పట్టు సాధించాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో శిక్షణ పొందితే ఉన్నత స్థాయి భాషా నైపుణ్యాలను సులభంగా సాధించగలరని పేర్కొన్నారు. ఏ భాషనైనా నేర్చుకోవాలంటే నిరంతర అభ్యాసమే విజయానికి మూలమని మంత్రి స్పష్టం చేశారు. ఇటువంటి భాషా శిక్షణ కార్యక్రమాలు యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో విజయవంతమైన కెరీర్ నిర్మాణానికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పేరుకుపోయిన పూడికతోనే వరద ముప్పు

**స్లాబులు తొలగించి వరదకు దారి చూపుతున్నహైడ్రా**

**కొండాపూర్ జూబ్లీ గార్డెన్స్ లో హైడ్రా చర్యలు**

**వరద ముప్పు ప్రాంతాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్**

**స్లాబులు తొలగించిన దగ్గర గ్రిల్స్ ఏర్పాటు చేయాంటూ ఆదేశం**

**హైదరాబాద్, జూన్ 15:** కాలువలపైన వేసిన స్లాబులే వరదకు కారణంగా నగరంలో పరిణమించింది. కనీసం డీ సిల్టింగ్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చేయడంతో సమస్యల తీవ్రత పెరుగుతోంది. కొండాపూర్‌లోని జూబ్లీగార్డెన్, శంషాబాద్, అత్తాపూర్, రామ్‌దేవ్‌బాబానగర్ ప్రాంతాల్లో వరద ముప్పునకు నాలాల్లో పేరుకుపోయిన పూడికే ప్రధాన కారణంగా హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారి క్షేత్ర స్థాయి పర్యటనలో తెలింది. ప్రతి 3 మీటర్లకు వరద కాలువలను ఓపెన్ చేసే వ్యవస్థ ఉంటే.. డీసిల్టింగ్ పనులు పూర్తి స్థాయిలో జరిగేవని స్థానిక అధికారులు చెప్పారు. ట్రాఫిక్ జాయింట్ సీపీ శ్రీ డి. జోయెల్ డేవిస్‌తో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు కమిషనర్ పర్యటనలో ఉన్నారు. వందల మీటర్ల కొద్దీ స్లాబ్‌లు తెరవడానికి కూడా వీలు లేకుండా మూసేయడంతో లోతట్టు ప్రాంతాలలో పెద్దమొత్తంలో చెత్త పేరుకుపోయి వరద ప్రవాహానాకి ఆటంకాలు ఏర్పడ్డాయనేది క్షేత్రస్థాయిలో పర్యటించిన అధికారులు నిర్ధారించారు. బొటానికల్ గార్డెన్స్, శ్రీ రాంనగర్, కొండాపూర్ పోలీసు బెటాలియన్ నుంచి భారీగా వచ్చిన వరద మీనాక్షి టవర్స్‌కు చేరువలో ఉన్న మొండి కుంటకు చేరాలి. మొండికుంట నిండిన తర్వాత ఔటెలెట్ ద్వార ముల్లకత్వా చెరువులోకి వెళ్లాల్సిన వరద కాలువలు పూర్తిగా పూడుకుపోవడంతో జూబ్లీ గార్డెన్స్ ను వరద ముంచెత్తిందని చెప్పారు. × స్లాబులు తొలగించి



పూడికతీత..శనివారం నుంచే జూబ్లీగార్డెన్స్ ప్రాంతంలో నాలాలపై స్లాబులు తొలగించి పూడికను పెద్దయెత్తున హైడ్రా తొలగిస్తోంది. పక్కనే మీనాక్షి అపార్టుమెంట్స్ ఆవరణ నుంచి 2.15 మీటర్ల వైశాల్యంలో వెళ్లాల్సిన వరద కాలువ మీటరున్నరకు కుంచించుకుపోవడమే కాకుండా.. పైపులైను వేయడంతో వరద పోటెత్తుతోందని అధికారులు గుర్తించారు. అలాగే వరద కాలువను నేరుగా మొండికుంట చెరువులోకి వదిలేయకుండా.. మురుగు నీరును డైవర్ట్ చేసేందుకు ఉద్దేశించి చేపట్టిన కాలువల అనుసంధానంలో ఉన్న లోపాలు కూడా వరద పోటెత్తడానికి కారణమైంది. ఈ సమస్యలను ఒకదాని తర్వాత ఒకటి పరిశీలించిన హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు. నాలాలపై అవసరమైన మేరకు స్లాబులు తొలగించి పూర్తిగా డీసిల్టింగ్ పనులు చేపట్టాలని హైడ్రా కమిషనర్ ఆదేశించారు. డీ సిల్టింగ్ పనులు అయిన తర్వాత ఓపెన్ నాలాలను గ్రిల్స్‌తో మూసేయాలని సూచించారు. ప్రతి 3 మీటర్లకూ తెరచే విధంగా ఈ ఏర్పాట్లుండాలన్నారు.

# సింగరేణిని ప్రైవేట్ పరం చేసి కుట్రలు

మొదటిపేజీ తరువాయి...

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 15:** సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు జరుగుతున్నాయని టీఆర్ఎస్ చీఫ్ కవిత ఆరోపించారు. కొత్త బొగ్గు బావులు తెచ్చుకుంటే లక్షలాది మందికి ఉద్యో గాలు వస్తాయని, మన హక్కైన డిపెం డెంట్ ఉద్యోగాల కోసం రాజీలేని పోరా టం చేయాల్సి ఉందన్నారు. సింగరేణిని కాపాడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే.. వెంటనే సింగరేణికి బకాయి ఉన్న 50 వేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ మైనింగ్ను రద్దు చేసి, ఓపెన్ కాస్ట్ మైనింగ్ను పెంచుతూ సింగరేణి ఉనికిని దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలో చేపట్టిన బొగ్గు బాయి కార్యక్రమంలో భాగంగా.. కాసిపేట మైన్-1ను ఆమె సందర్శిం చారు. నేరుగా గనిలోకి వెళ్లి కార్మికులతో మాట్లాడి. క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న కష్టాలను, సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కాసిపేట నుంచే వారం రోజుల పాటు సాగనున్న ఈ 'బాయి బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా అవతరించిన టిఆర్ఎస్ కు సింగరేణి బిడ్డల ఆశీర్వాదం కావాలని ఆమె కోరారు. వారసత్వ ఉద్యోగాల్లో సింగరేణి కార్మికులకు ప్రభుత్వం అన్యా యం చేస్తోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసమే.. టీఆర్ఎస్, హింద్ మజూర్ సభ(హెచ్ఎంఎస్) కలిసి పని చేస్తున్నాయని చెప్పారు. పాలసీలు రూపొందించాల్సిన సీఎం, డిప్యూటీ సీఎంలే అధికారులకు వినతిపత్రాలు ఇస్తూ. కార్మిక రంగాన్ని మభ్యపెడుతున్నారని విమర్శించారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అండర్ గ్రౌండ్ మైన్లను కాపాడుకోవడానికి హెచ్ఎంఎస్‌ఈతో కలిసి పోరా టం చేస్తామని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో, ఆ తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనూ మనం పనిచేశాం. నేను ఎక్కడున్నా అనునిత్యం మీ పక్కనే ఉండి పోరాడాను గతంలో మెడికల్ బోర్డు కోసం హైదరాబాద్లోని సింగరేణి భవను ముట్టడించిన చరిత్ర మనది. కానీ ఈ ప్రభుత్వంలో.. సర్వసా ధారణంగా జరగాల్సిన పనుల కోసం కూడా కార్మికులు రోం-డడెక్కి పోరా రాల్సి వస్తోంది అంటూ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ, హైదరాబాద్లలో ఉండి సింగరేణికి కొత్త బొగ్గు బావులుతేవాల్సిన సీఎం, డిప్యూటీ సీఎంలు.. ఇక్కడికి వచ్చి కార్మికులకే వినతిపత్రాలు ఇస్తూ మభ్యపెడుతున్నారని కవిత మండి పడ్డారు. ఐటీ సమస్యలను తీర్చడంలో, నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డు పెట్టడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని విమర్శించారు. ఇప్పుదున్న కార్మికుల్లో ఎక్కువ మంది యువకులే ఉన్నారని.. కానీ వారి పిల్లల చదువుల కోసం సరైన సూళ్లు, వైద్యం కోసం కార్పరేట్ ఆసుపత్రులు లేవని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. అన్నింటిలో ప్రైవేట్ను తీసుకొచ్చి వైద్యాన్ని ఖరీదు చేస్తున్నారని మండిపడ్డారు. అందుకే... కార్మికుల రక్షణ కోసం, వారి కుటుం బాల సంక్షేమం కోసం తెలంగాణ రక్షణసేన పాంచజన్యం' అనే ఐదు కీలక అంశాలతో ముందుకు వచ్చిందని కవిత ప్రకటించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే కార్పొరేట్ స్థాయి విద్య, వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీ స్థాయిలో, జేబీసీసీ లో కార్మికుల హెచ్. ఎమ్. ఎస్. అధ్యక్షుడు రియాజ్తో కలిసి టీఆర్ఎస్, సంయుక్తంగా, రాజీ లేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కొత్త పార్టీ స్థాపించాక. సింగరేణిలో ఇదే తన మొదటి యాత్ర అని పేర్కొంటూ.. కార్మికుల దీవెనలు ఎల్లప్పుడూ తమపై ఉండాలని కవిత కాంక్షించారు

# పాలసీలు చేయాల్సిన ప్రభుత్వ పెద్దలుకార్మికులను మభ్య పెట్టే ప్రయత్నం

మొదటిపేజీ తరువాయి...

హెచ్ఎంఎస్ తో కలిసి పోరాటం చేస్తుంది. రానున్న ఏ ఎన్నికల్లోనైనా, పోరాటాల్లోనైనా హెచ్ఎంఎస్ తో కలిసి టీఆర్ఎస్ సంయుక్తంగా పోరాడుతుందని అన్నారు. హెచ్ఎంఎస్ అధ్యక్షులు రియాజ్ ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా పోరాటం చేస్తున్న సంగతి మీకు తెలిసిందే. మనకు ఢిల్లీ స్థాయిలో పనులు కావాలంటే జేబీసీసీ లో మనం పోరాడాలి. రియాజ్ అందులో సభ్యులుగా ఉండి సింగరేణి కార్మికుల కోసం పోరాటం చేస్తున్నారు. పాలసీలు చేయాల్సిన ప్రభుత్వ పెద్దలు కార్మికులను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. నిజానికి సింగరేణిని కాపాడాలనే చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి బకాయి ఉన్న రూ. 50 వేల కోట్లను వెంటనే చెల్లించాలి. వారం రోజుల పాటు బాయి బాట కార్యక్రమం ఉంటుంది. కాసిపేట నుంచే బాయి బాట కార్యక్రమం మొదలుపెట్టాం. ఓపెన్ కాస్ట్ మైనింగ్ పెంచే ప్రయత్నం చేస్తున్న సింగరేణి కార్మికుల భద్రతను పట్టించుకోవటం లేదని అన్నారు. ఇప్పుడున్న కార్మికుల్లో చాలా మంది యువ వయసు వాళ్లు ఉన్నారు. వారి పిల్లలు చదువుకునేందుకు సరైన స్కూల్స్, సరైన హాస్పిటల్స్ లేవు. అన్నింటిల్లో ప్రైవేట్ ను తీసుకొచ్చి వైద్యాన్ని మరింత ఖరీదు చేసే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే తెలంగాణ రక్షణ సేన పాంచజన్యం అనే ఐదు కీలక అంశాలతో ముందుకు వచ్చింది. కార్పొరేట్ స్థాయి విద్య, వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా మేము అందజేస్తాం. ఈ ప్రభుత్వం ఇవ్వగలిగే స్థాయిలో ఉండి ఇవ్వటం లేదు. టీఆర్ఎస్ పెట్టిన తర్వాత సింగరేణిలో నా మొదటి యాత్ర ఇది. మా పార్టీకి సింగరేణి కార్మికుల దీవెనార్తి ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.

# గాలివాన బాధితులకు చేయూత

**అనిల్ అన్న యువ సైన్యం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం**

**జననినాదం, తిర్యాణి 15:** మండలంలో ఆదివారం సంభవించిన ఈదురుగాలులు, భారీ వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు అనిల్ అన్న యువ సైన్యం అండగా నిలిచింది. గాలివాన ధాటికి కరిగంటి సత్తయ్య, గొడిసెల అమర్, వడ్లూరి అమృత, గంట భాస్కర్, గంట తిరుసయ్యలకు చెందిన ఇళ్లు దెబ్బతిని కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ విషయం తెలుసుకున్న అనిల్ అన్న యువ సైన్యం వ్యవస్థాపకులు జువ్వాజీ అనిల్ గౌడ్ బాధిత ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా సర్వస్వం కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. భవిష్యత్తులోనూ అవసరమైన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. సహాయం అందించిన అనిల్ గౌడ్, అనిల్ అన్న యువ సైన్యం సభ్యులకు గ్రామస్తులు కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో తిర్యాణి సర్పంచ్ మడావి రాజేష్, తలాండి సర్పంచ్ నైతం మంగు, నాయకపు గూడా సర్పంచ్ ఏదుల సుమలత శ్రీనివాస్, ఉపసర్పంచ్ కొదురుపాక పవన్, నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, పున్నం హరీష్‌కుమార్, కూన సాయి, గద్దెల మొగిలి, కరిగంటి బాపు తదితరులు పాల్గొన్నారు.

జననినాదం
మంగళవారం16 జూన్ 2026

# ప్రమాదం పొంచి ఉన్న పట్టింపేది ... పట్టించుకోని అధికారులు

**పట్టించుకోని అధికారులు.. భయాందోళనలో ప్రజలు**

**ఆందోళనలో గ్రామస్తులు**



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి 15:** సిర్పూర్ (యు) మండలంలోని అమృత్ రావ్ గూడ, బాబ్జి పేట్, సిర్పూర్( యు ) పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు ప్రమాదకర స్థితిలో ఉండగా, కరెంటు తీగలు నేలకు సమీపంగా వేలాడుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఎప్పుడైనా ప్రమాదం సంభవించే పరిస్థితులు ఉన్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు సమస్యను పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని పలు గ్రామాల్లో పాతబడిన విద్యుత్ స్తంభాలు వంగిపోయి ఉన్నాయి. కొన్ని చోట్ల స్తంభాలకు అమర్చిన వైర్లు నడలిపోవడంతో రహదారులపై, వ్యవసాయ పొలాల సమీపంలో ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గాలులు, వర్షాల కారణంగా స్తంభాలు కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పొలాలకు వెళ్లే సమయంలో, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సమయంలో ఈ తీగల కింద నుంచి వెళ్లాల్సి వస్తోందని పేర్కొంటున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని అంటున్నారు. ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు.

**ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?**

వర్షాకాలంలో విద్యుత్ తీగలు తెగిపడి నేలపై పడితే ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పశువులు, చిన్నారులు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదు

**సోయం రాజు ఉప్పసర్పంచ్ బాబ్జీపెట్**



బాబ్జిపేట్, అమృత్ రావు గూడ తో పాటు పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు వేలాడుతున్నటువంటి పరిస్థితి నెలకొనడంతో సంబంధిత గ్రామాలకు సంబంధించిన ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇలాంటి ఫలితం లేకుండా పోతుందని సంబంధిత గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వర్షాకాలం కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని దసరా గ్రామాల ప్రజలు బయోలాభయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనాఅధికారులు స్పందించి వేలాడుతున్న విద్యుత్ తీగలను, వంగిన విద్యుత్ స్తంభాలను సరిచేయాలని కోరుతున్నారు.



### విద్యుత్ స్తంభాలను, తీగలను సరి చేయాలి

**కొట్నాక్ సత్తు బాబ్జీపెట్ రైతు**

“మా గ్రామంలో విద్యుత్ స్తంభాలు చాలా ప్రమాదకరంగా ఉన్నాయి. కరెంటు తీగలు నేలకు దగ్గరగా వేలాడుతూ ఉండటంతో ప్రజలు భయపడుతున్నారు. రైతులు, విద్యార్థులు, పశువులు ప్రతిరోజూ ఈ మార్గాల్లోనే వెళ్లాల్సి వస్తోంది. వర్షాలు పడితే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళనగా ఉంది. ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు కనిపించడం లేదు. ప్రమాదం జరగకముందే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి స్తంభాలు, తీగలను సరిచేయాలి.”

### ప్రమాదాలు జరిగితే అధికారులదే బాధ్యత

**కోట్నాక్ బాదిరావు రైతు..**



“సిర్పూర్ (యు) మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, తీగల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. వర్షాకాలంలో ఈ సమస్య మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే పరిస్థితులు నెలకొన్నాయి. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించి ప్రమాదకర స్తంభాలను మార్చాలి. వేలాడుతున్న తీగలను బిగించి సురక్షితంగా ఏర్పాటు చేయాలి. ఏదైనా ప్రమాదం జరిగితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది.”

# ప్రజావాణి అర్జీలకు త్వరిత పరిష్కారం

**అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 15:** ప్రజావాణిలో స్వీకరించిన వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోనికలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కౌటాల మండలం మొగడ్‌దగడ్ గ్రామానికి చెందిన చంద్రి మడిరాం వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరగా, రెబ్బెన మండలం నవేగాం గ్రామానికి చెందిన మహాత్మ శకుంతల రైతు బీమా సొమ్ము ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు. కాగజ్‌నగర్ పోచమ్మబస్తీకి చెందిన బత్తుల రాజేశ్వర్ దివ్యాంగుల కోసం ఎలక్ట్రిక్ ట్రైసైకిల్ మంజూరు చేయాలని కోరారు. దహేగాం మండలం ఐనం గ్రామానికి చెందిన కెల్లూరి దుర్గాగౌడ్ తనకు ప్రభుత్వం కేటాయించిన పట్టా భూమిలో అటవీశాఖ అడ్డంకులు తొలగించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదే గ్రామ సర్పంచ్ ఎల్ములే ప్రశాంత్ గ్రామంలోని వంగిన విద్యుత్ స్తంభాలను వెంటనే సరిచేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం కైరుగాం పంచాయతీ పరిధిలోని ఎడవెల్లి గ్రామ రైతులు తమ పంట పొలాలకు వట్టివాగు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కౌటాల మండలం బాలేపల్లికి చెందిన లడే సాయిప్రసాద్‌కు గురుకుల పాఠశాలలో 8వ తరగతి ప్రవేశం కల్పించాలని, దహేగాం మండలం కోతిమీర్ గ్రామానికి చెందిన రెడ్డి రాజయ్యకు బ్యాంకు రుణం మంజూరు చేయాలని కోరుతూ వినతులు అందాయి. ఈ సందర్భంగా యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలు క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అర్జీలు పెండింగ్‌లో ఉండకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**రాయిగూడ ఆశ్రమ పాఠశాలలో ఓపెనింగ్ డే వేడుకలు**

**జననినాదం,సిరికొండ 15:** సిరికొండ మండలంలోని రాయిగూడ ఆశ్రమ పాఠశాలలో సోమవారం పాఠశాల పునఃప్రారంభ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెందుర్ లక్ష్మణ్‌రావు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి కొత్త విద్యా సంవత్సరాన్ని ప్రారంభించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఓపెనింగ్ డే వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యపుస్తకాల వినియోగం, విద్యా ప్రణాళికలు, పాఠశాల నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. కొత్త విద్యా సంవత్సరం తొలి రోజున విద్యార్థులకు ఆహ్వానం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ ప్రకాష్, ముకుందరావు, గజానంద్ నాయక్, గోవింద, కేశవ్, గణేష్, శ్రీరామ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

**ఏసీ ఎం ఓ పుర్క ఉద్ధవ్**

**ఆచార్య జయశంకర్ బడిబాటకు శ్రీకారం**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 15:** బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఏసీఎంవో పూర్క ఉద్ధవ్ అన్నారు. ఆచార్య జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా ఆసిఫాబాద్ బాలికల ఆశ్రమ పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని రౌట సంకెపల్లి, ఆర్‌ఆర్ కాలనీ పాఠశాలల్లో సోమవారం స్వాగత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఏసీఎంఓ పూర్క ఉద్ధవ్ హాజరై మాట్లాడారు. నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేసి ఆహ్వానించారు. బడిఈడు పిల్లలు, బడి బయట ఉన్న చిన్నారులందరినీ ప్రభుత్వ గిరిజన ప్రాథమిక, ఆశ్రమ పాఠశాలల్లో తప్పనిసరిగా చేర్పించాలని గ్రామస్తులకు సూచించారు. మంగళవారం నిర్వహించనున్న సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫాంలు, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులలో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించేలా ఆటపాటలతో బోధన సాగిస్తున్నామని, వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్య అందిస్తూ గిరిజన విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు కల్పిస్తున్నామని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు మెరుగైన అవకాశాలు లభిస్తున్నాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎస్‌సీఆర్‌పీ రాథోడ్ రవీందర్, ప్రధానోపాధ్యాయులు బోగారపు శంకర్, కొట్నాక్ హంసాబాయి, ఉపాధ్యాయులు టేకం శంకర్, గుగ్లోత్ గోపాల్, స్థానిక సర్పంచ్ ఆత్రం కొండూ, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించే దిశగా చర్యలు



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 15:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూర్ మండలం ఒతుకులపల్లి గ్రామానికి చెందిన కావేరి శోభ తన పేరు ఇందిరమ్మ మొదటి జాబితాలో వచ్చిందని, ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన సెగ్గెం ప్రసాద్ ఎన్.సి. కులానికి చెందిన నిరుపేద అయిన తనకు జీవనాధారంగా ఆటో, రెండు పడక గదుల ఇల్లు అందజేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూరు మండలం అచలాపూర్ గ్రామానికి చెందిన కట్ల పోసక్క, కట్ల పోచం లు గ్రామ శివారులో చేపట్టిన అక్రమ కల్వర్టు నిర్మాణంలో తమ భూమి ఆక్రమణ జరుగుతుందని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని భగత్ నగర్ కు చెందిన సత్యనారాయణ రావు తనకు జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మోదెల గ్రామంలో గల భూమి గోదావరి నీటిలో మునిగిందని, ఈ విషయమై సమగ్ర విచారణ జరపి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లాలోని దేవాపూర్ కు చెందిన కాంపెలి వెంకటేశం తన కుమారుడికి లక్షెట్టిపేట మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన కళ్యాణి తనకు గృహజ్యోతి, గ్యాస్ రాయితీ పథకాలు వర్తింపచేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనందున విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**మండల విద్యాధికారి ఆడే ప్రకాష్**


**ప్రధానోపాధ్యాయులు, సీసీహెచ్ వర్కర్లతో సమావేశం**



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి 15:** కెరమెరి మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన పథకం (సీసీహెచ్) వర్కర్లతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాల నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సమావేశంలో సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో ఉపయోగించే కూరగాయలను పరిశుభ్రంగా కడిగి, నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికార ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడంతో పాటు వంటశాల, భోజనశాల పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున పాఠశాల ఆవరణలో ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట స్కావెంజర్ల ద్వారా వెంటనే నీటి తొలగింపు పనులు చేపట్టాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం వహించరాదని, పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కెరమెరి ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, భరత్ రావు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, స్కావెంజర్లు, పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 13 ఫిర్యాదులు

**సమస్యల పరిష్కారానికి చర్యలు ఎస్పీ నితికా పంత్**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 15:** ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ ప్రాధాన్యత ఇస్తోందని, ఫిర్యాదులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ నితిక పంత్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణిలో ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి మొత్తం 13 ఫిర్యాదులు అందగా, వాటి పరిష్కారానికి సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదును చట్టపరమైన పరిధిలో పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి మధ్యవర్తులు, పైరవీలు ఆశ్రయించకుండా నిర్భయంగా పోలీసు శాఖను సంప్రదించాలని సూచించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తోందని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికీ కట్టుబడి ఉన్నామని ఎస్పీ పేర్కొన్నారు


# ప్రభుత్వ బడుల్లో చదివితేనే భవిష్యత్తుకు బంగారు బాట

**లోకారి(కె)లో నూతన పాఠశాల భవనం ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా**

**జననినాదం,గాదిగూడ/ఆసిఫాబాద్,15:** సమాజ నిర్మాణంలో ప్రభుత్వ పాఠశాలల పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని గాదిగూడ మండలం లోకారి(కె) గ్రామంలో నూతనంగా నిర్మించిన మండల ప్రాథమిక పాఠశాల భవనాన్ని సోమవారం ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. అంతకుముందు కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కూడిన పాఠశాల భవనాలను నిర్మిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు ఆధునిక డిజిటల్ మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. "ప్రభుత్వ బడుల్లో చదువుదాం.. పిల్లల భవిష్యత్తుకు వెలుగులు నింపుదాం" అనే నినాదాన్ని ప్రతి తల్లిదండ్రులు ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. గ్రామస్తులు, పాఠశాల యాజమాన్య కమిటీలు కలిసి విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలని సూచించారు.

**విద్యే అభివృద్ధికి పునాది... ఎంపీ గోడం నగేష్**

ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ లోకారి(కె)లో నూతన పాఠశాల





భవనం ప్రారంభం కావడం గ్రామ అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలుస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో విద్యా రంగాన్ని బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. బడి వయసు పిల్లలందరినీ తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.

**నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధికి సహకారం... ఎమ్మెల్యే కోవలక్ష్మి**

ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు.రోడ్డు నిర్మాణానికి భూమిపూజపాఠశాల భవన ప్రారంభోత్సవం అనంతరం గ్రామంలో చేపట్టనున్న నూతన రోడ్డు నిర్మాణ పనులకు కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు కలిసి భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, సర్పంచ్ మండవి పుష్పలత జాకు, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సత్యనారాయణ, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కెరమెరిలో కంది విత్తనాల పంపిణీ...

**జలజీవిక సంస్థ డైరెక్టర్ డాక్టర్ పద్మాకర్**

**చిరుధాన్యాలు, పప్పుధాన్యాల సాగుతోనే రైతులకు భరోసా**

**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి 15:** వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు తక్కువ నీటితో అధిక దిగుబడి ఇచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలని జల జీవిత సంస్థ డైరెక్టర్ డాక్టర్ పద్మాకర్ అన్నారు. సోమవారం కెరమెరి మండలం లొంక గ్రామంలో స్థానిక రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పీఓ) సభ్యులకు ఉచితంగా మేలురకం కంది విత్తనాలను పంపిణీ చేశారు.జలజీవిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, హెర్బాలైఫ్ ఆర్థిక సహకారంతో, హార్వెస్ట్ ప్లస్ భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన అధిక దిగుబడి రకాల విత్తనాలు, ఇందులో ఐసీపీవీ--25444, ఐసీపీవీ--21333, ఐసీపీవీ--22408, నామ్--88 రకాల కంది విత్తనాలు అందజేశారు. సందర్భంగా జలజీవికా సంస్థ డైరెక్టర్ మాట్లాడుతూ తక్కువ కాలంలో కోతకు వచ్చే, ఎండలను తట్టుకునే లక్షణాలతో పాటు తెగుళ్ల నిరోధకత కలిగిన ఈ రకాలు రైతులకు మేలు చేస్తాయన్నారు.వాతావరణ సవాళ్లకు చిరుధాన్యాలే ప్రత్యామ్నాయమని తెలిపారు., సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం అనిశ్చితంగా మారే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చిరుధాన్యాలు, కంది, ఇతర



పప్పుధాన్యాల సాగును విస్తరించడం ద్వారా రైతులు నష్టాలను తగ్గించుకోవచ్చన్నారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలు భవిష్యత్‌లో రైతులకు ఆర్థిక భద్రత కల్పిస్తాయని వివరించారు. రైతులకు మేలురకం విత్తనాల అందుబాటుఎఫ్‌పీఓ అధ్యక్షుడు కేంద్రే బాలాజీ, గ్రామ సర్పంచ్ మడవి చిత్రలేఖ మాట్లాడుతూ గిరిజన ప్రాంత రైతులకు నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందించడం అభినందనీయమన్నారు. ఇక్రిశాట్ అభివృద్ధి చేసిన రకాల ద్వారా రైతులు మెరుగైన దిగుబడులు సాధించి అధిక ఆదాయం పొందగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు కుంరం నాణేశ్వర్, ప్రధాన కార్యదర్శి అడ రామచందర్, పరిసర గ్రామాల గిరిజన రైతులు,, జలజీవిక సంస్థ ప్రతినిధులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు

**మాదకద్రవ్యాల నియంత్రణే లక్ష్యం**

**ఏఎస్ఐ బలిరాం**

జననినాదం, సిరికొండ 15:మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు సోమవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై విక్రమ్ ఆధ్వర్యంలో నార్కోటిక్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్ స్క్వాడ్‌తో మండల కేంద్రంలోని పలు దుకాణాలు, హోటళ్లు, ప్రజా ప్రదేశాల్లో సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ బలిరాం మాట్లాడుతూ మాదకద్రవ్యాలను గుర్తించేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన జాగిలాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల వాసనను పసిగట్టి వాటి ఆచూకీని సులభంగా గుర్తించే సామర్థ్యం ఈ డాగ్ స్క్వాడ్‌కు ఉంటుందన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలు, రవాణాపై నిరంతరం



నిఘా ఉంచుతున్నామని పేర్కొన్నారు.మత్తు పదార్థాల వినియోగం లేదా అక్రమ రవాణాలో ఎవరైనా పాల్గొన్నట్లు గుర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**బకాయిల విడుదల, ఉద్యోగ భద్రత కల్పించాలి**

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్**

జననినాదం,జైనూర్ 15: గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్ డిమాండ్ చేశారు. జైనూర్ మండల కేంద్రంలోని ఎస్‌బీఐ సమీపంలో సోమవారం గ్రామపంచాయతీ యూనియన్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించేందుకు రూ.50 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆ హామీని అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలోని 12,790 గ్రామపంచాయతీల్లో సుమారు 53 వేల మంది సిబ్బంది గ్రామాల పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణ కోసం సేవలు అందిస్తున్నప్పటికీ, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, బీమా వంటి సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు చెల్లించే విధానం అమలు చేయాలని



డిమాండ్ చేశారు. జీఓ నెం.51ను సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరీలను కొనసాగించాలని, రెండో పీఆర్సీలో గ్రామపంచాయతీ సిబ్బందిని చేర్చాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించడంతో పాటు సిబ్బందికి రూ.10 లక్షల బీమా, ప్రమాద మరణాలకు రూ.20 లక్షల నష్టపరిహారం, కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు సోనేరావు, కార్యదర్శి కొద్దు పుష్పలత, రాణి, చిన్ను, పావు, అంకుష్, మొత్తిరాం, జ్ఞానేశ్వర్, నాగోరావ్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**అదనపు కలెక్టర్ ( రెవెన్యూ డేవిడ్ )**

**21న పరీక్ష.. జిల్లాలో 353 మంది విద్యార్థులు హాజరు**

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 15:** జిల్లాలో ఈ నెల 21న జరగనున్న నీట్-2026 పరీక్షను ఎలాంటి లోపాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోజిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, డీఎస్పీ అశోక్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఆధ్వర్యంలో నిర్వహించే నీట్ పరీక్షకు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల--కళాశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 353 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని చెప్పారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. అనంతరం ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు.అభ్యర్థులు అడ్మిట్ కార్డు, గుర్తింపు పత్రాలతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు.పరీక్షా కేంద్రంలో తగిన కుర్చీలు, టేబుళ్లు ఏర్పాటు



చేయడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణ, నిరంతర విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన మందులతో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ అధికారులు విద్యార్థుల రాకపోకలకు అనుగుణంగా బస్సులు నడపాలని సూచించారు.పరీక్ష విధుల్లో ఉన్న సిబ్బంది మినహా ఇతరులకు కేంద్రంలో ప్రవేశం ఉండదని, పోలీసు బందోబస్తు మధ్య పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో నీట్ సిటీ సమన్వయకర్త నరసింహస్వామి, పరీక్షా కేంద్రం ముఖ్య పర్యవేక్షకులు, విద్య, వైద్య, విద్యుత్, ఆర్టీసీ, రవాణా, అగ్నిమాపక శాఖల అధికారులు, తహసీల్దార్ రియాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యా సంవత్సరంలో ఉన్నత లక్ష్యాలు సాధించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 15:** నూతన విద్యా సంవత్సరంలో ఉన్నత లక్ష్యాలు సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం 2026-27 విద్యా సంవత్సరం తొలిరోజు సందర్భంగా జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు నూతన విద్యా సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యను జీవితంలో అత్యంత విలువైన ఆస్తిగా భావించి కష్టపడి చదివి ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని తెలిపారు. పాఠశాలలోని తరగతి గదులు, గ్రంథాలయం, సైన్స్ ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, క్రీడా గది తదితర సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న విద్యా వాతావరణం, మౌలిక వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయాన్ని సందర్శించి విద్యార్థులు ప్రతిరోజూ పుస్తక పఠనానికి సమయం కేటాయించాలని, పాఠ్యపుస్తకాలతో పాటు సాధారణ విజ్ఞానం, స్ఫూర్తిదాయక వ్యక్తుల జీవిత చరిత్రలు, సాహిత్య పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞానాన్ని విస్తరించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుని పోటీ ప్రపంచంలో రాణించేందుకు సిద్ధం కావాలని తెలిపారు.అనంతరం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అందజేశారు. విద్యా సంవత్సరపు మొదటి రోజు నుంచే క్రమశిక్షణతో చదువుపై దృష్టి




సారించాలని, ప్రతి రోజు నేర్చుకునే అలవాటు పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యతో పాటు క్రీడలు, సహపాఠ్య కార్యకలాపాలలో పాల్గొని వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాధికారి, పంచాయతీ కార్యదర్శి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్పంచ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థులతో సందడిగా అర్జుగూడ పాఠశాల

**జననినాదం, తిర్యాణి 15:**ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో గుండాల రాజగూడ గ్రామపంచాయతీ పరిధిలోని టిడబ్ల్యూపీఎస్ అర్జుగూడ పాఠశాలలో సోమవారం విద్యార్థులు ఉత్సాహంగా బడిబాట పట్టగా పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆడే సోము విద్యార్థులను ఆత్మీయంగా స్వాగతించి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. విద్యాసంవత్సరం తొలిరోజే పుస్తకాలు అందడంతో విద్యార్థుల ఆనందానికి అవధులు లేవు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై ఉన్నత లక్ష్యాలతో చదువులో రాణించాలని సర్పంచ్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరపున అవసరమైన సహకారం అందిస్తామని



ఆయన తెలిపారు. కార్యక్రమంలో అర్జుగూడ పాఠశాల సీఆర్‌టీఈ ఉపాధ్యాయుడు మర్సుకోల అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# తొలి రోజే పాఠ్యపుస్తకాల పంపిణీ

**ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉంది**

**తహశీల్దార్ తుకారాం**

జన నినాదం, సిరికొండ 15: నూతన విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు అందజేసినట్లు తహశీల్దార్ తుకారాం తెలిపారు. సోమవారం ఎంపీడీఓ సంతోష్‌కుమార్, మండల విద్యాశాఖ అధికారి సునీల్‌తో కలిసి విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి మెరుగైన విద్యను అందించాలని కోరారు.మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన పాఠ్యపుస్తకాలను ప్రభుత్వం



ముందుగానే సరఫరా చేసిందన్నారు. పాఠశాలలు ప్రారంభమైన తొలి రోజే విద్యార్థులకు పుస్తకాలు అందించాలని అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గోలేటి వద్ద 20 ఈత చెట్ల ధ్వంసం

**గీత కార్మికుల ఆందోళన, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 15:** గోలేటి గ్రామానికి చెందిన సంఘం శంకర్ అమీన్‌గూడెం వద్ద 20 ఈత చెట్లను యంత్రంతో కూల్చి కాల్చివేసిన ఘటనపై గీత కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈత చెట్లు తమ జీవనాధారమని, ధ్వంసం వల్ల ఉపాధి దెబ్బతింటుందని గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రవి గౌడ్ తెలిపారు.మద్య నియంత్రణ, రాబడి, అటవీ శాఖలు విచారణ జరిపి బాధ్యులపై కేసు నమోదు చేయాలని, ఉపయోగించిన యంత్రాన్ని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈత, తాటి చెట్ల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.